రెండో రోజుకు 'చింతలపూడి' కార్మికుల దీక్షలు

చింతలపూడి: చింతలపూడి నగర పంచాయతీ కార్మికులు డిమాండ్ల పరిష్కారంనిమిత్తం కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి రెండో రోజుకు చేరాయి. ఈ శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్‌వివిఎస్.నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ కార్మికులకు చెల్లించాల్సిన 18 నెలల వేతన బకాయిలు తక్షణం విడుదల చేయాలన్నారు. ఆప్కాస్ నుండి 34 నెలల హెల్త్ అలవెన్స్ చెల్లించాలని, కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, వారాంతపు సెలవులు, ఏడాదికి 15 క్యాజువల్ లీవ్‌లు, పండుగ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలకు మెప్మా ఆర్‌పిలు సంఘీభావం తెలిపారు. మానవత స్వచ్ఛంద సంస్థ మాజీ అధ్యక్షులు ఆర్నేపల్లి అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు డి.సత్యనారాయణ వీరికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.విజయరాజు, జి.నాగరాజు, ఎస్‌డి.సలీం, కె.నాగరాజు, డి.నాగమణి, వి.పద్మ, టి.వల్లి, రాజీ, మెప్మా ఆర్‌పిలు బి.కృష్ణవేణి, డి.కుమారి, ఐ.జాన్సీ పాల్గొన్నారు.

పరిపాలనా వికేంద్రీకరణతో ప్రజల వద్దకే సేవలు

రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - దెందులూరు

వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగున్నరేళ్లలో రూ.రెండు లక్షల 40 వేల కోట్లు పేదల సంక్షేమంలో భాగంగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి ధర్మానప్రసాదరావు వెల్లడించారు. శనివారం దెందులూరు-2 ఎస్‌ఎంఆర్ సైట్‌లో ఎంజిఎన్‌ఆర్‌జిఎస్ నిధులు రూ.43.60 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనం, ఎంజిఎన్‌ఆర్‌జిఎస్ నిధులు రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.70 లక్షలతో దెందులూరులోని వెలమ సెంటరు నుంచి వైఎస్‌ఆర్ జగనన్న కాలనీ వరకూ తారురోడ్డు పనులకు మంత్రి ధర్మానప్రసాదరావు, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీప్రసాద్, దెందులూరు ఎంఎల్‌ఎ కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంఎల్‌సి రఘురాజుతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో రెండు లక్షల 40 వేల కోట్లు వారి ఖాతాల్లో జమచేశామని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ ఫలాలు అందించేందుకు నాలుగున్నరేళ్లలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని, అందులో పరిపాలనా వికేంద్రీకరణ ఒకటన్నారు. సచివాలయాలు, రైతు భరోసా, హెల్త్ క్లినిక్ భవనాలు, నిర్మించి వాటిలో అవసరమైన సిబ్బందిని నియామకాలు పూర్తిచేశామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన నాలుగున్నరేళ్లలో రెండేళ్ల కరోనాతో ఇబ్బంది పడినప్పటికీ, సంక్షేమ పథకాలన్ని ఆటంకం లేకుండా అమలు చేశామని చెప్పారు. గ్రామల్లో కొత్త భవనాల నిర్మాణం గొప్పమార్పునకు నాంది అని చెప్పారు. సచివాలయాల్లో రెండు లక్షల మంది ఉద్యోగస్తులను నియమించామని, ఇది పూర్తిగా మెరిట్ ఆధారంగా, అవినీతి రహితంగా ఆరోపణలులేకుండా జరిగిందని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా పరిపాలనా వికేంద్రీకరణలో గత ప్రభుత్వాలు చాలా పద్ధతులు అవలంబించినా ప్రజలకు మేలు జరగలేదని గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చిన తరువాత తహశీల్దారు, డిఎంపిడిఒ కార్యాలయాలు ప్రజలు మరచిపోయారన్నారు. అన్ని సంక్షేమకార్యక్రమాలు తమ సొంత గ్రామంలోనే సచివాలయాల ద్వారా సేవలు పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం కొత్త సాంకేతిక మార్గాలను అన్వేషించి ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేసి సకాలంలో ప్రజలకు సేవలందించడానికి చర్యలు తీసుకుందని చెప్పారు. సంక్షేమ పథకాల్లో అవినీతి జరుగకుండా పాలనాతీరును మెరుగుపరచి లబ్ధిదారుల, మహిళల ఖాతాలకు సంక్షేమ ఫలాలను అందించారని చెప్పారు. గతంలో విద్యావిధానం రాష్ట్రం వెనుకబడి ఉండని కార్పొరేట్ విద్య సంస్థలకు అధిక ప్రాధాన్యతిచ్చిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను నిర్లక్ష్యం చేశారన్నారు. ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ సిఎం జగన్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో నూరుశాతం విజయం సాధించారన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు ప్రవేశపెట్టడం వాటిని పకడ్బందీగా అమలుచేయడం వంటి దృఢసంకల్పంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. దెందులూరు ఎంఎల్‌ఎ కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో 11 వేలు ఇళ్లస్థలాలిచ్చామని తెలిపారు. ఇంకా సుమారు 400 ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందని, దీనికి తొమ్మిది ఎకరాల అసైన్డ్ భూమి కొనుగోలు చేయడానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. నియోజకవర్గంలోని పెదవేగిలో ఎస్‌సి, బిసి రైతులు 1955 నుంచి మూడు తరాల నుంచి సాగు చేసుకుంటున్నారని వారికి పట్టాలు మంజూరు చేయించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొమ్మనబోయిన సుమలత, సర్పంచి తోట ఏసమ్మ, జెడ్‌పిటిసి నిట్టా నీలానవకాంతం, ఎంపిటిసి తాళ్లూరి నాగరాజు, రామచంద్రరావు, ఎఎంసి ఛైర్మన్ అప్పన్నప్రసాద్, వేదకుమారి, జెడ్‌పి సిఇఒ కెఎస్‌ఎస్.సుబ్బారావు, ఆర్‌డిఒ ఖాజావలి, వ్యవసాయశాఖ జెడి వై.రామకృష్ణ, తహశీల్దారు నాంచారయ్య వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సచివాలయాల వాలంటీర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : రాష్ట్రంలో రెవెన్యూ శాఖను మరింత శక్తిమంతంగా తయారు చేయడానికి కొత్తచట్టాన్ని తెస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. జంగారెడ్డిగూడెంలో రూ.1.75 కోట్లతో నిర్మించిన జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ కార్యాలయ నూతన భవనాన్ని శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంక్లూజన్ టైటిల్ పేరుతో ఇప్పటివరకు హక్కులు సంపూర్ణం కాదని సివిల్ కోర్టుల్లో సవాళ్లకు అవకాశాలున్నాయని దీన్ని దృష్టిలో ఉంచుకుని రాబోయే రోజుల్లో కేవలం హైకోర్టులో మాత్రమే జవాబుదారిగా రెవెన్యూ యాక్టును తెస్తున్నామన్నారు. అతిత్వరలో సర్వాధికారాలతో కొత్త చట్టాన్ని తెనున్నామన్నారు. ప్రజల స్పందన బట్టి అమలు చేస్తామన్నారు. ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూమి కాకుండా ప్రయివేటు భూమి కొనుగోలుకు బడ్జెట్ పెట్టి సుమారు రూ.12 వేల 800కోట్లు ఖర్చు చేశామన్నారు. ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల కోట్ల సంక్షేమ అభివృద్ధి పనులు మన కళ్లెదుట స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. జంగారెడ్డిగూడెంలో రూ.1.75 కోట్లతో ఆర్‌డిఒ కార్యాలయాన్ని నిర్మించుకోగా మరిన్ని నిధులతో గ్రామ సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు వంటి ఎన్నో అభివృద్ధి పనులను కూడా పూర్తిచేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, ఎంఎల్‌ఎలు తెల్లం బాలరాజు, తలారి వెంకట్రావు, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐటిడిఎ పిఒ సూర్యతేజ, ఆర్‌డిఒ కె.అద్దయ్య, టిటిడి బోర్డు సభ్యులు మేకా శేషుబాబు, మునిసిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, స్టేట్ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి, వైస్‌చైర్మన్ కంచర్ల వాసవి రత్నం పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

కార్గో ద్వారా రూ.వెయ్యి కోట్లు ఆర్జించడమే లక్ష్యం

ఆర్‌టిసి బోర్డు డైరెక్టర్ ఎ.రాజారెడ్డి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

2025 మార్చి నాటికి ఎపిఎస్ ఆర్‌టిసి కార్గో సేవల ద్వారా రూ.వెయ్యి కోట్ల ఆదాయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆర్‌టిసి బోర్డు డైరెక్టర్ ఎ.రాజారెడ్డి తెలిపారు. 13 జిల్లాల పర్యటనలో భాగంగా శనివారం ఏలూరు చేరుకున్న ఆయనకు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్‌విఆర్.వర ప్రసాద్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ కార్గో సేవలు విస్తరించేందుకు, అభివృద్ధి చేసేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏలూరు జిల్లాలో గత సంవత్సరం రూ.కోటీ 96 లక్షలు కార్గో ద్వారా ఆదాయం వచ్చిందని, ఈ సంవత్సరం రూ.రెండు కోట్ల 28 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లాలో గతేడాది మూడు కోట్ల రూపాయలు టార్గెట్ కాగా సుమారు రూ.30.30 కోట్లు అక్టోబర్ నాటికి సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులకు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే కార్గో సేవల్లో ఆదాయం రూ.200 కోట్లు దాటిందని, 2025 నాటికి రూ.వెయ్యి కోట్లు ఆదాయానికి చేరుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం 51,488 మంది సిబ్బంది, 12 వేల బస్సులున్నాయని, మరో 1500 బస్సులు అదనంగా ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. అలాగే మరో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. అంతేకాక కార్గో సేవల ద్వారా ఆదాయం పెంచుకుంటే ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆర్థిక బకాయిలు కూడా తీర్చగలుగుతామని ఆయన తెలిపారు.

13 జిల్లాల్లో పర్యటించి 15 రోజుల్లో సమగ్రమైన రిపోర్టును ఆర్‌టిసి యాజమాన్యానికి అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఆర్‌టిసి ఉనికికే ప్రమాదం ఏర్పడిందని, ఆర్‌టిసి ఆదాయాన్ని కొల్లగొట్టారని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసి చారిత్రక నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఎసి బస్సులు క్లాస్ వన్ బస్సులు మరింత పెంచుతామని తెలిపారు.



రాజారెడ్డికి స్వాగతం పలుకుతున్న ఆర్‌టిసి అధికారులు

జీబ్రా లైన్ వైలేషన్ ఫైన్లు విరమించుకోవాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు నగరంలో ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ల వద్ద జిబ్రా లైన్ వైలేషన్ పేరుతో ఆటోలకు వేలాది రూపాయలు ఫైన్లు విధించారని, వాటిని వెంటనే రద్దు చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గోపి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో జె.గోపి మాట్లాడారు. నెల రోజుల వ్యవధిలోనే ఆటోలకు వేలాది రూపాయలు ఫైన్లు విధించడం దారుణమని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఉపాధి కల్పించకపోగా స్వయం ఉపాధిగా ఆటోలు నడుపుకుంటూ జీవిస్తూ, కోట్లాది రూపాయలు పన్నుల రూపంలో ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూరుస్తున్నారని తెలిపారు. కరోనా తర్వాత చాలీచాలని ఆదాయాలతో జీవనం సాగిస్తూ కుటుంబ పోషణ భారంగా తయారైందని, ఇలాంటి పరిస్థితుల్లో ఆటో డ్రైవర్లపై ఫైన్ల రూపంలో వేలాది రూపాయలు వసూలు చేయడం దారుణమని విమర్శించారు. డ్రైవర్లకు సిగ్నల్ పాయింట్ల వద్ద ఎలాంటి ముందస్తు హెచ్చరికలు చేయకుండా చలానాలు విధించడం అన్యాయమన్నారు. గత నెల రోజులుగా ఆటోలకు విధించిన ఇ-చలానాలకు ఎలాంటి ఫోటో ఎవిడెన్స్ లేకుండా ఇష్టానుసారంగా చలానాలు విధిస్తున్నారని తెలిపారు. ఆటోలకు పార్కింగ్ స్థలాలను కేటాయించాలని, పికప్, హాల్ట్ పాయింట్లను ఏర్పాటు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఏలూరు నగరంలో ప్రతి ఆటోపై పదుల సంఖ్యలో చలానాలు విధించారని వాటిని వెంటనే రద్దు చేయాలని, లేకుంటే ఆటో డ్రైవర్లను సమీకరించి ఆందోళన చేపడుతామని ప్రకటించారు. ఈ సమావేశంలో నత్త వెంకట్, మేరుగు రాఘవ పాల్గొన్నారు.

27, 28 తేదీల్లో మహాధర్నాను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు నగర కమిటీ పిలుపునిచ్చింది. శనివారం పవర్‌పేటలోని సిఐటియు ఆఫీసులో సిఐటియు నగర కమిటీ సమావేశం బి.జగన్నాథరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి వి.సాయిబాబు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలను విపరీతంగా పెంచిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు మోడీ అధికారంలోకి రాకముందు రూ.50 ఉంటే ఈరోజు రూ.100, రూ.110కు చేరిందని, అలాగే కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలన్నీ మార్చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. స్కీం వర్కర్లు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మెడికల్ రిప్రజంటేటివ్ యూనియన్ నాయకులు వివివిఎన్.ప్రసాద్, సీతయ్య, వెంకటరమణ, రజని, అప్పారావు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చ ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో నిర్వహిస్తున్న మహాధర్నాకు ఏలూరు ఏరియా నుంచి ఉద్యోగులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు సుమారు వందమంది తరలి వెళ్తున్నట్లు ఎఐటియుసి జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం కోటదిబ్బ ఎస్‌ఆర్‌వన్ వద్ద జోనల్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో విజయవాడ మహాధర్నా, వచ్చేనెల తొమ్మిది, పది తేదీల్లో ఏలూరులో జరుగుతున్న ఎఐటియుసి ఏలూరు జిల్లా ప్రథమ మహాసభ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి, జోనల్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, సిహెచ్.హరినాథ్ బాబు, దుర్గారావు, వెంకట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్మిక, కర్షక, ప్రజా హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఐఎఫ్‌టియు, ఏలూరు పట్టణ జట్టు కార్మిక సంఘం, హమాలీ ముఠా కార్మిక సంఘం, కూరగాయల వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక వైఎంహెచ్‌ఎ హాలు వద్ద నుండి ఎన్‌ఎస్.మార్కెట్, బిర్లా భవన్ సెంటర్ వరకూ ప్రదర్శనగా వెళ్లి అనంతరం అక్కడ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు అప్పారావు, రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూళ్ల వీరనాయుడు, జగ్గవరపు రమణ, నూకరాజు సిహెచ్.సన్యాసిరావు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : ఈనెల 27, 28వ తేదీల్లో విజయవాడలో జరిగే కార్మిక, రైతు మహాధర్నాకు కార్మికులు, రైతులు కదలిరావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు పిలుపునిచ్చారు. స్థానికంగా జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు అశ, ఎం.శివ రత్న కుమారి, ఎం.మాధవి, కె.పద్మజ, ఎ.జ్యోతి, రాణి, పార్వతి, వెంకటలక్ష్మి, జయలక్ష్మి, సావిత్రి, జాన్సీ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ముందు సర్వీస్ రోడ్లు వేయండి

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి అనుమోలు మురళీ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలం నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటుకు ముందు రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రధానంగా ఎక్కడికక్కడే సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సర్వీస్ రోడ్లు లేకపోతే రైతులు పోలాలకు వెళ్లాలన్నా, పండించిన పంటలను ఇంటికి తెచ్చుకోవాలన్నా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. హైవే నిర్మాణానికి రైతులు త్యాగపూరితంగా భూములిచ్చారని సారవంతమైన భూములు సైతం ఇచ్చారన్నారు. రైతుల ఇబ్బందులు గమనించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రెండు నుంచి రజకుల రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - ఏలూరు

రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులు వచ్చేనెల రెండు, మూడు, నాలుగు తేదీల్లో తాడేపల్లిగూడెంలోని అపరాల మార్కెట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) భవనంలో నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్నూరు భాస్కరయ్య తెలిపారు. స్థానిక పవర్‌పేటలోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాస్కరయ్య మాట్లాడారు. రజక వృత్తి సామాజిక సేవ వృత్తిగా ఉండటంతో రజకులను అగ్రవర్ణ పెత్తందారులు వారి వద్ద సేవకులుగా భావించి దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలకు పాల్పడుతూ అక్రమ కేసులు బనాయిస్తూ తీవ్ర సామాజిక హింసకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రజకులకు సామాజిక రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వ యంత్రాంగంలో రజకుల ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల ప్రభుత్వం ద్వారా రజకులకు సామాజిక రక్షణ చట్టం అభివృద్ధి సంక్షేమ ఫలాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రజకుల జీవన స్థితిగతులు మెరుగుపడటం లేదని, ప్రభుత్వం దోబీ పోస్టులు గానీ ప్రభుత్వ సంస్థల్లోని దోబీ కాంట్రాక్ట్ పనులు గానీ రజకులకు కల్పించడంక లేదన్నారు. ఈ సమావేశంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మడక రాజు చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు మాట్లాడారు.

స్వచ్ఛమైన తాగునీరందించడమే లక్ష్యం

మండవల్లి: గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కైకలూరు ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరావు స్పష్టం చేశారు. మండలంలోని పులపర్రు గ్రామంలో రూ.85 లక్షల నిధులతో నిర్మిస్తున్న పైప్ లైన్ పనులను ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణతో కలిసి ఎంఎల్‌ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ గ్రామంలోని కుళాయిలేని ప్రతి ఇంటికీ ఉచితంగా కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందుతుందన్నారు. అంతేకాకుండా పులపర్రు గ్రామానికి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచి వేంద్రం నాగరాజు గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో, అంకిత భావంతో ముందుకు వచ్చి తాగునీటి పైపులైన్ పనులకు రూ.35 లక్షల ఆర్థిక సహాయం అందించడంపై ఆయన నాగరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, వడ్డీ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ సైదు సంతోషి గాయత్రి, రాష్ట్ర నాయకులు ముంగర నరసింహారావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బేతపూడి ఏసేవరాజు, ఎంపిటిసి దారం రమేష్ పాల్గొన్నారు.

ఆరు తడి పంటలే మేలు

జిల్లా వ్యవసాయశాఖాధికారి వై.రామకృష్ణ

ప్రజాశక్తి - ఏలూరు

దాళ్వాలో నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలు వేసుకోవాలని, బోర్లకింద వరి పంటను వేయొద్దని రైతాంగానికి జిల్లా వ్యవసాయశాఖాధికారి వై.రామకృష్ణ సూచించారు. ఈనెల నెల రైతు భరోసా శిక్షణ, సందర్శన కార్యక్రమం శనివారం ఏలూరు వ్యవసాయశాఖ కార్యాలయంలో విజయరాయి వ్యవసాయ పరిశోధనాకేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.మోహనరావు, జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరులోని ఏడు వ్యవసాయ డివిజన్ల సహాయ వ్యవసాయ సంచలకుల వారు పాల్గొన్నారు. వారివారి సబ్ డివిజన్‌లలో నెలకొన్న పంటల స్థితిగతులు, వాతావరణ పరిస్థితుల గురించి తెలియజేస్తూ వివిధ సమస్యలను వ్యక్తంచేశారు. అపరాలలో విత్తన శుద్ధి ఆవశ్యకత, కలుపు యాజమాన్యం, పంట రకాల గురించి ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.సుజాత తెలియజేశారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు పోర్టాంజియ ద్యూయోతో విత్తన శుద్ధి చేయాలని, తర్వాతి దశలో స్పైనోటేరం 100 మిల్లీలీటర్లు ఎకరానికి లేదా సయాంట్రనిలిప్రోల్ 80 మిల్లీ లీటర్లు ఎకరాకు పిచికారీ చేయాలని డాక్టర్ కె.ఫణి కుమార్ సూచించారు.

అర్హులందరికీ పథకాలందాలి : ఆళ్ల నాని

ప్రజాశక్తి - ఏలూరు

అర్హులందరికీ సంతృప్తికరస్థాయిలో పథకాలు అందేలా చూడాలని ఎంఎల్‌ఎ ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. 25వ డివిజన్‌లో ఇటీవల నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై ఆయన శనివారం అధికారులలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి ఏదేని కారణాలతో పథకాలు అందని వారికి ఆ సమస్యలను సరిచేసి పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆ సచివాలయం పరిధిలో రూ.40 లక్షల విలువైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ గుడిదేసి శ్రీనివాసరావు, వైసిపి జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, కమిషనర్ వెంకటకృష్ణ, తహశీల్దార్ సోమశేఖరరావు, పిఒ కృష్ణమూర్తి, ఎంహెచ్ఒ మాలతి, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ మృతి

నూజివీడు రూరల్: నూజివీడు ట్రిపుల్ ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ట్రిపుల్ ఐటి క్యాంపస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ దిల్ కుష్(40) ఉదయం గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతితో కళాశాలలో తీవ్రవిషాదం నిపింది.

ఆమ్ ఆద్మీ కార్యాలయం ప్రారంభం

నూజివీడు రూరల్: పట్టణంలో ఆమ్ ఆద్మీ పార్టీ(ఎఎపి) నియోజకవర్గ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మనీ నాయుడు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆర్‌కె పట్టం, జిల్లా కన్వీనర్ చల్ల గొల్ల సురేష్ బాబు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి లింగాల సౌజన్యలు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మనీ నాయుడు మాట్లాడుతూ రాజకీయాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామని, రానున్న ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి అఖండ మెజార్టీ చేకూర్చాలని ఆయన కోరారు.

కోర్టు ముఖద్వారం ప్రారంభిస్తున్న కృష్ణమోహన్

కోర్టు ముఖద్వారం ప్రారంభం

ఏలూరు అర్బన్: జిల్లా ప్రధాన న్యాయస్థాన ప్రాంగణం ముఖ ద్వారాన్ని హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. తొలుత కృష్ణమోహన్‌కు పురుషోత్తమ కుమార్, మొదటి అదనపు జిల్లా జడ్జి జి.రామగోపాల్, జిల్లా కోర్టు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు బివి.కృష్ణారెడ్డి, ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.విజయ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎ.వెంకటేశ్వర్లు, ఆర్‌డిఒ ఖాజావలి, న్యాయవాదులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఏలూరు బార్ అసోసియేషన్‌ను సందర్శించి కోర్టు ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసు వందన స్వీకరణ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు..!

జిల్లాలో రోడ్ల సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారుల తీరు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్ల మరమ్మతులు, అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటులో ప్రజల ప్రాణాలు కోల్పోతేగాని ఈ పాలకులకు పట్టదా అని అంతా నిలదీస్తున్నారు.

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ప్రధాన రోడ్లు సైతం అధ్వానంగా మారాయి. ఫలితంగా ఆయా రోడ్లపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు కోకొల్లలు. రోడ్ల సమస్యపై ప్రతిపక్షాలు, ప్రధానంగా సిపిఎం, ప్రజాసంఘాలు వివిధ రూపాల్లో ఆందోళనలు సాగిస్తున్నాయి. ఆయా సందర్భాల్లో టెండర్లు పిలిచామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అధికారులు చెప్పడం మినహా క్షేత్రస్థాయిలో పొక్లెయిన్‌తో గుంతలు సరిచేసే పని మినహా వేరే మరమ్మతుల పనులు సైతం కూడా కానరావడం లేదు. దీంతో రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా తయారై రాకపోకలు సాగించలేని దుస్థితి ఏర్పడుతోంది. ఇటీవల రోడ్ల పనులు, ఇతర అభివృద్ధి పనులపై సమీక్షించిన ఏలూరు జిల్లా కలెక్టర్ టెండర్లు ఖరారై వర్క్ ఆర్డర్ పొంది పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టాలని ఆదేశించారు. టెండర్లు ఖరారై పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టడాన్ని ఎవరూ కాదనరు. అయితే ఆయా కాంట్రాక్టర్లు ఎందుకు పనులు ప్రారంభించడం లేదనే అంశంపై దృష్టి సారిస్తే బాగుంటుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఎందుకంటే ఏలూరు జిల్లాలోనే ఆర్‌అండ్‌బి రోడ్లకు సంబంధించి పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు సుమారు రూ.50 కోట్లకుపైగా బకాయిలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. మరీ అంత బకాయిలు పెట్టుకుని కాంట్రాక్టర్లు పనులు చేయాల్సిందే అంటూ మెడపై కత్తి పెడితే ఇక టెండర్లు సైతం వేయడానికి ముందుకురాని పరిస్థితి ఏర్పడుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకునైనా అటు ప్రభుత్వం నుంచి బకాయిలు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జిల్లాలోని మంత్రులు, అధికారులపై ఎంతైనా ఉంది. అదే సమయంలో కాంట్రాక్టర్లకు ఎంతోకొంత అడ్వాన్స్ ఇస్తే కచ్చితంగా రోడ్ల పనులు ప్రారంభమైతే ప్రజలకు ఒకమేర ఊరట లభించే అవకాశం ఉంది. ఏవో సంస్థలు సిఫార్సు చేసిన రోడ్లకే పరిమితం కాకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రధాన రోడ్లన్నంటికీ తక్షణం మరమ్మతు చేయించాలని అంతా కోరుతున్నారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో అధికారపార్టీకి రోడ్ల దెబ్బ కచ్చితంగా తగులుతోందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

ఇటీవల ఆచంట మండలం వల్లూరుతోటలో గ్యాస్ సిలిండర్ పేలి వృద్ధ దంపతులు దుర్మరణం పాలయ్యారు. మరో ముగ్గురు గాయాల పాలయ్యారు. ఈ సందర్భంగా ఉవ్వెత్తున ఎగసిన మంటలను ఆర్పడానికి గ్రామస్తులు అష్టకష్టాలు పడ్డారు. ఆచంట నియోజకవర్గ కేంద్రం కాక ముందు నుంచి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. గతంలో ఇక్కడ మంత్రిగా పని చేసిన పితాని సత్యనారాయణ సైతం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత ఎంఎల్‌ఎ, మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు సైతం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. దీనిపై గత కొన్నేళ్లుగా సిపిఎం వివిధ రూపాల్లో ఆందోళనలు సైతం నిర్వహించింది. అయితే ఎట్టకేలకు వల్లూరు తోట ఘటన, ఇద్దరు ప్రాణాలు కోల్పోయాక అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు పత్రాలను ఎంఎల్‌ఎ జిల్లా అగ్నిమాపక అధికారికి అందజేశారు. ఇంతవరకూ సంతోషమే. ఎట్టకేలకు ఆచంటలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడాన్ని అంతా స్వాగతిస్తున్నారు. అదేదో ఎన్నికల ముందు హడావుడీ ప్రచార కార్యక్రమంలా కాకుండా వీలైనంత త్వరగా కేంద్రం ఏర్పాటు చేయాలని ఈ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. అదే సమయంలో వేరే కేంద్రం నుంచి ఇక్కడకు అగ్నిమాపక వాహనం కేటాయించడం కాకుండా కొత్త వాహనాన్ని ఏర్పాటు చేసి సరిపడా సిబ్బందిని కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రధానమైన రోడ్లు అభివృద్ధి, అగ్నిమాపక కేంద్రం తదితర అంశాలు అధికార పార్టీ వైసిపికి కచ్చితంగా ఉరితాళ్లుగా మారుతాయని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. మరి ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఈ సమస్యపై దృష్టి సారించి క్షేత్రస్థాయిలో కార్యాచరణకు పూనుకుంటారో.. లేక ఎన్నికల షెడ్యూల్ వచ్చే ముందు హడావుడిగా శంకుస్థాపనలు చేసి మరోసారి ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తారో వేచిచూడాలి.

- వివిఎస్‌వి.ప్రసాద్

మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్ సిబ్బంది

గ్యాస్ వినియోగంలో అప్రమత్తత అవసరం

ఆగిరిపల్లి: గ్యాస్ లీకైనప్పుడు ఆందోళనతో కాకుండా అప్రమత్తంగా వ్యవహరించినంతో ప్రాణ, ఆస్తినష్టం నివారించవచ్చును మేఘా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్(మేఘా గ్యాస్) మదర్ స్టేషన్, చొప్పరమెట్ల ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జ్ సిహెచ్.రవికిరణ్ అన్నారు. శనివారం మండలం పరిధిలోని చొప్పరమెట్ల గ్రామంలోని మేఘా గ్యాస్ ఆధ్వర్యంలో గ్యాస్ ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన ప్రమాద నివారణ చర్యలు గురించి మేఘా గ్యాస్, గన్నవరం ఫైర్ స్టేషన్ సిబ్బంది కలిసి లెవెల్-3 మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కె.ఉర్మిళ, హెచ్‌పిసిఎల్ డిజిఎం డా.రెబ్బా అంబేద్కర్, ఆగిరిపల్లి ఎస్ఐ ఎస్.చంటిబాబు, ఫైర్ ఆఫీసర్ విశ్వనాధ్, మేఘాగ్యాస్ ఏజిఎం జి.రాజకుమార్, మేనేజర్ చార్‌ఫ్రదీన్, వైద్యాధికారి జె.జగన్మోహనరావు పాల్గొన్నారు.

భీమడోలు పోలీస్ స్టేషన్‌లో ట్రైని కలెక్టర్

భీమడోలు: పోలీసు సర్కిల్ కార్యాలయాన్ని ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ తన శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ బి.వి.రవికుమార్ కేసుల నమోదు, విచారణ, సిబ్బంది విధులు, బాధ్యతలు ఇతర అంశాల గురించి ట్రైనీ కలెక్టర్‌కు తెలియజేశారు. అనంతరం సర్కిల్ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ అంశాల గురించి వివరించారు.

కోటేశ్వరరావు కుటుంబానికి పర్వతనేని పరామర్శ

చాట్రాయి: జనార్ధనవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు పసుపులేటి కోటేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 20న తుదిశ్వాస విడిచారు. శనివారం నూజివీడు నియోజకవర్గ టిడిపి నాయకులు పర్వతనేని గంగాధర్ కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి, వారికి తన వంతుగా రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి, మండల కార్యదర్శి కంచర్ల హనుమంతరావు, ఎం.పుల్లయ్య పాల్గొన్నారు.

వృత్తి, విద్యా నైపుణ్యంపై అవగాహన

జీలుగుమిల్లి: విద్యార్థులకు వృత్తి, విద్య నైపుణ్యం పెంపొందించుకోవడం చర్యలు తీసుకుంటున్నట్లు గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ బి.పెద్దిరాజు తెలిపారు. శనివారం బర్రింకలపాడు గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వృత్తి విద్య నైపుణ్యంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 9, 10 తరగతుల విద్యార్థులకు వృత్తి విద్య నైపుణ్యంలో భాగంగా ఒకేషనల్, ఇండస్ట్రియల్ క్షేత్ర పర్యటనల గురించి వివరించారు. అదేవిధంగా కంప్యూటర్‌లో ఐటి ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు కలిగే ప్రయోజనాల గురించి కూడా అధ్యయనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రమేష్, వృత్తి విద్య బోధకులు, బాబు ప్రశాంత్, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణకు చర్యలు

చింతలపూడి: నగరపంచాయతీలో పూర్తిగా ప్లాస్టిక్ నివారణకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని నగరపంచాయతీ కమిషనర్ ఎన్.రాంబాబు అన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం క్లీన్ ఏపిలో భాగంగా చేయుటకు పట్టణంలో షాపులలో తనిఖీలు చేసి, 53 కేజీల 100 గ్రాముల ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎఇఇ వారి సూచనల ప్రకారం డిస్పోజల్ చేయుటకు జరుగుతుందన్నారు. ప్రజాశ్రేయస్సు ప్రకారం ఖచ్చితంగా ప్లాస్టిక్ నివారించాలని, అందరూ సహకరించాలని కోరారు.

చిన్నారులకు నీతి కథల పుస్తకాల వితరణ

నూజివీడు రూరల్: పట్టణంలోని బాలసదనంలోని చిన్నారులకు నీతికథల పుస్తకాలను శనివారం వితరణగా అందించారు. చికాగోలో స్థిరపడిన ఎంవి.సురేష్ బాలసదనం చిన్నారులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తన చిన్ననాటి మిత్రుడు సురేష్ అక్కడి చిన్నారుల స్థితిగతులు తెలుసుకొని, వారికి బంగారు భవిష్యత్తుకు తన వంతు సహాయంగా వితరణ చేశారని అన్నారు.

చర్చి నిర్మాణానికి మాజీ ఎంఎల్ఎ విరాళం

నూజివీడు రూరల్: మండలంలోని దిగవల్లి గ్రామంలోని చర్చి నిర్మాణ పనులకు మాజీ ఎంఎల్ఎ డాక్టర్ చెన్నం రామకోటయ్య రూ.లక్ష విరాళాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రామకోటయ్య మాట్లాడుతూ చర్చి అభివృద్ధిలో తన వంతు సహాయాన్ని, సహకారాన్ని అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇమ్మానుయేలు, వెంకటేశ్వరరావు, బాబూరావు, వినోద్, ఏసు నాదం, ఆనందరావు పాల్గొన్నారు.

పట్టిసీమకు పోటెత్తిన యాత్రికులు

పోలవరం: కార్తీకమాసం సందర్భంగా పట్టిసీమ నిద్ధిపై వెలిసిన ఉన్న శ్రీవీరభద్ర స్వామి వారి దేవస్థానంలో శనివారం సుమారు 1,500 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి సంగమేశ్వర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ముసునూరులో 'పల్లెకు పోదాం'

ముసునూరు: మహాత్మాగాంధీ కలలు సాకారం చేయటమే మన రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి సిఎం కావడం మన అదృష్టమని జెడ్‌పిటిసి డాక్టర్ ప్రతాప్, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయనలు కొనియాడారు. శనివారం మండల కేంద్రమైన ముసునూరు 1 సచివాలయం పరిధిలో ఎంపిడిఒ జి.రాణి ఆధ్వర్యంలో 'పల్లెకు పోదాం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు మల్లారి సాగరుసహాయరావు, ఎంపిపి కోడూరు దుర్గాభవాని వెంకట్రావు, రేగుల గోపాల కృష్ణ పాల్గొన్నారు.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

భీమడోలు: దెందులూరు మండలం గుండుగొలను శివారు ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య మూడుకు చేరింది. ప్రమాద స్థలంలో ఒకరు చనిపోగా ఆయన భార్య చికిత్స పొందుతూ అదే రోజు చనిపోయారు. ఇదే సంఘటనలో తీవ్రంగా గాయపడిన విజయవాడ వైద్యశాలలో చికిత్స పొందుతున్న గుండుగొలను గ్రామానికి చెందిన మీసాల శ్రీను కుమారుడు రోహిత్ శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. మీసాల శ్రీను భార్య ఉపాధి కోసం గల్ఫ్ దేశంలో ఉండగా, ఆ దంపతుల మొదటి సంతానం రోహిత్ చదువుకొని నిరుద్యోగిగా ఉన్నారు. అందుబాటులో ఉన్న పనులు చేస్తూ తండ్రికి సహాయపడుతున్నారు. ఇతనితో పాటు మీసాల శ్రీనుకు మరో కుమారుడు ఉన్నారు. గుండుగొలను పంచాయతీ ఉప సర్పంచి మురుంది సూర్యనారాయణ రాజు, వైసిపి గ్రామ సచివాలయాల కన్వీనర్ గొటికల మురళి, సామాజిక కార్యకర్త సుమన్ బాబులు మీసాల శ్రీను కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నాటుసారా విక్రేత అరెస్టు

టి.నరసాపురం : నాటుసారా అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.సురేంద్ర కుమార్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన వట్టి అబ్రహాం నాటు సారాయి తరలిస్తున్నారని సమాచారంతో తన సిబ్బందితో తెలంగాణా సరిహద్దు లంకాలపల్లి రోడ్ పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించి ఆయన వద్ద నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

అందుబాటులో ఎక్స్‌రే కంప్యూటర్ రీడింగ్ సేవలు

భీమడోలు: సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్‌రే కంప్యూటర్ రీడింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ సునీత తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులతో పాటు శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ శ్వేత, ఎన్‌సిడి వైద్యులు డాక్టర్ ఆంజనేయులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ఆరోగ్య కేంద్రంలో సాధారణ ఓపి సంఖ్య 180 వరకు పెరగడం, రోజుకు 20 మంది వరకు ఇన్ పేషెంట్లుగా నమోదు కొనసాగుతుందన్నారు.

రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్‌గా దాకారపు కృష్ణ

జంగారెడ్డిగూడెం: రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్‌గా దాకారపు కృష్ణ శనివారం ఎంపికయ్యారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్, రోటరీ పూర్వ అధ్యక్షులు దాకారపు కృష్ణ సామాజిక సేవారంగంలో చేస్తున్న సేవలను గుర్తించి రోటరీ 3020 2024-25 సేవాసంవత్సరంలో ఆయన్ను జిల్లా అసిస్టెంట్ గవర్నర్‌గా ఎంపిక చేసినట్లు 2024-25 గవర్నర్, ప్రస్తుత గవర్నర్ ఎం.వెంకటేశ్వరరావు ప్రకటించారన్నారు. అసిస్టెంట్ గవర్నర్‌గా దాకారపుకృష్ణ, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, ఏలూరు, నిడదవోలు, నిడదవోలు సెంట్రల్, నిడదవోలు మిడ్ టౌన్‌లకు మొత్తం ఆరు క్లబ్‌ల పరిధిలో బాధ్యతలు నిర్వహిస్తారన్నారు. ఆయన 2019లో రోటరీ జంగారెడ్డిగూడెం నుంచి సభ్యత్వం స్వీకరించి 2020-21 నుంచి 2022-23 వరకూ క్లబ్ అధ్యక్షునిగా సేవలు అందించారన్నారు. అనంతరం కృష్ణను చార్టర్ సెక్రటరీ ఎంఎస్ఆర్, చార్టర్ సభ్యులు చామర్తి శ్రీరాములు అభినందనలు తెలిపారు.

విద్యతోనే మహిళల అభివృద్ధి

విద్యార్థులతో ఉపాధ్యాయులు

కలిదిండి: విద్యతోనే మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని కలిదిండి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీసుగుణ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మహిళలపై హింసా నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ ప్రసంగాల ద్వారా చార్ట్‌లపై ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సానా వెంకట రామారావు, ప్రిన్సిపల్ కెజె.పాండురంగ, సర్పంచి ఎస్.మీనాసరస్వతి పాల్గొన్నారు.

భీమడోలు: లింగ వివక్షకు వ్యతిరేకంగా జాతీయ స్థాయి ప్రచారం కోసం పేదరిక నిర్మూలన సంస్థ మండలాల వారీగా ఏర్పాటు చేసిన జెండర్ రిసోర్స్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్.పద్మావతి దేవి, ఐసిడిఎస్ భీమడోలు సిడిపిఒ విజయలక్ష్మి కోరారు. లింగ వివక్షకు వ్యతిరేకంగా జాతీయస్థాయి ప్రచారం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. స్థానికంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో శనివారం నుంచి డిసెంబర్ 22వ తేదీ వరకు నాలుగు వారాల పాటు రోజువారీగా వివిధ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో క్రాంతి పథం కార్యాలయ సహాయకులు సావిత్రి, ఇతరులు పాల్గొన్నారు.

ముసునూరు: మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో వుండాలని మండల ఎపిఎం కుంటంబాబు తెలిపారు. శనివారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి మండపం సెంటర్ వరకు మహిళా సమైఖ్య సభ్యులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం మాట్లాడుతూ మహిళలు గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం అన్ని రంగాల్లో ముందు వరుసలో వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి: ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ వ్యవస్థ సుభిక్షంగా ఉంటుందని వెలుగు ఎపిఎం ఆడమిల్లి రామారావు పేర్కొన్నారు. శనివారం జీలుగుమిల్లి వెలుగు కార్యాలయంలో మండల మహిళ సమాఖ్య సభ్యులతో లింగ వివక్షతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు సురేష్, దుర్గారావు, దాసు, మండలంలోని విఒఎలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఉదయం జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.అజయ్ కుమార్, అధ్యాపకులు వి.వెంకట్ రావు, ఎస్.పరమేశ, డాక్టర్ ఎం.రాంబాబు పాల్గొన్నారు.

మండవల్లి: దేశ అభివృద్ధికి రాజ్యాంగం ఒక దిక్సూచి లాంటిదని రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల శాఖ అధ్యక్షులు టి.అప్పారావు అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యవేదిక మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శనివారం లోకుముడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ పీఠికను విద్యార్థులతో చదివించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పులగం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చింతలపూడి: ప్రతి ఒక్కరూ కట్నానికి వ్యతిరేకంగా పనిచేయాలని, భారత రాజ్యాంగానికి అనుగుణంగా జీవించాలని చింతలపూడి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి సి.మధుబాబు తెలిపారు. వరకట్న వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు జూనియర్ సివిల్ జడ్జి చింతలపూడి వారు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారికి లా డే విశిష్టత, వరకట్న వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డేవిడ్ రాజు, ఉమర్ ఫరూక్, పాల్గొన్నారు.

టి.నరసాపురం : విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఆలీ అన్నారు. మండలంలోని బొర్రంపాలెం జెడ్‌పి హైస్కూలులో శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితురాలికి సాయం

ముదినేపల్లి: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధమై ఆస్తి సర్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితురాలిని శనివారం మండల టిడిపి నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఇటీవల ముదినేపల్లి పంచాయతీ శివారు అన్నవరం గ్రామంలో ఈడే నాంచారమ్మకు చెందిన ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలి బూడిదవ్వడంతో మండల టిడిపి మాజీ అధ్యక్షులు కొత్తూరు విఠల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అన్నవరం వెళ్లి బాధితురాలిని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొంగు రవికుమార్, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఇంటి స్థలం జిఒ సవరించాలి

జంగారెడ్డిగూడెం: వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ఎపి డబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ తరపున రాష్ట్ర కార్యదర్శి కెఎస్ శంకరరావు ఆధ్వర్యంలో జర్నలిస్టుల రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు వినతిని అందించారు. శనివారం నూతన ఆర్‌డిఒ కార్యాలయం ప్రారంభించడానికి విచ్చేసిన మంత్రికి వేదికపైనే వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పిఎన్ వి.రామారావు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయ ఉద్యోగి ఆనంద్ మృతి

ద్వారకా తిరుమల: ద్వారకాతిరుమల హైస్కూల్ బస్టాండు గరుడ బొమ్మ సెంటర్ వద్ద ఆనంద్(50) శనివారం మృతి చెందాడు. వివరాల ప్రకారం ఆనంద్‌ను చిన్న వెంకన్న దేవస్థానం ద్వారకా తిరుమలలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేసి బదిలీ పై అన్నవరం వెళ్లి తిరిగి ద్వారకా తిరుమల దేవస్థానానికి బదిలీ అయ్యారు. అయితే ఆయన కొంతకాలంగా విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం లేదని సుమారు మూడు సంవత్సరాల క్రితం దేవాలయ అధికారులు సస్పెండ్ చేసినట్లు సమాచారం. అప్పటి నుంచి ద్వారకా తిరుమలలో మతి స్థిమితం లేకుండా తిరుగుతున్నారు. ఈక్రమంలో శనివారం ఉదయం మృతి చెందారు. ఆయనకు కుమార్తె, కుమారుడు ఉన్నారు.

పాస్‌పోర్టు పోయినది

బలె గీత, భర్త: రవీంద్ర, డోర్ నెంబర్ 10-52ఎ, జగదాంబ సెంటర్, పత్తికోళ్లలంక గ్రామం, ఏలూరు రూరల్, ఏలూరు జిల్లా. నేను ది. 20-11-2023వ తేదీన ఏలూరు నుండి మా ఇంటికి వెళ్లుచుండగా చాటపర్రు సమీపంలో నా పాస్‌పోర్టు నెంబరు **K8549286** పోయినది. దొరికినచో తెలియజేయగలరు.

సెల్: 9346440446

మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 1365/2021

బిట్వీన్:
M/s యమ్.యస్.రెడ్డి స్టీల్ కార్పొరేషన్
Rep. by its ప్రొప్రయిటర్ దేవి మోర్తా ... వాది
మరియు
M/s ఆపెక్స్ ఆగ్రో ఎక్విప్‌మెంట్స్, Rep. by its మేనేజింగ్ పార్టనర్ వేములపల్లి రవికుమార్ మరియు ఇతరులు 3.
1వ ప్రతివాది ఆపెక్స్ ఆగ్రో ఎక్విప్‌మెంట్స్, Rep. by its మేనేజింగ్ పార్టనర్ వేములపల్లి రవికుమార్, ప్లాట్ నెం.18 నుండి 22, ఏ.పి.ఐ.ఐ.సి. ఇండస్ట్రియల్ పార్క్, నూజివీడు, కృష్ణా జిల్లా.
పై నెంబరు గల దావాను ప్రతివాదులు 1 నుండి 4ల పై ఖాతా బాకీ తాలుకూ అమౌంట్ బాలెన్స్ మొత్తము వడ్డీతో సహ రూ.8,01,193/-లను ఖర్చులతో రాబట్టుకొనుటకు దాఖలు చేయగా అందుపై దావాలో 1వ ప్రతివాదికి సమన్లు నిమిత్తము ది.13-12-2023నకు వాయిదాగా వేసినారు. ఆరోజు ఉదయం 10.30ని.లకు 1వ ప్రతివాది స్వయముగా కాని అడ్వకేట్ ద్వారాగాని పైకోర్టులో హాజరై ఆక్షేపణలను తెలుపుకోవలెను లేని యెడల దావా కోర్టు వారిచే పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా: 13-12-2023
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

ఆలూరి సుధాకరరావు
రాజబోయిన శ్రీహరిప్రసాద్
వాదితరపు న్యాయవాదులు
విజయవాడ

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 122/2023
O.S. 397/2014

Between:
Satyavarapu Govinda Rajulu, S/o. Suryanarayana Murthy, Hindu, aged 55 years, Business, R/o. D.No. 6-169, Potti Sreeramulu Street, Kothapeta, Kothapeta Mandal.
...Petitioner/ 3rd Party
VS
1. Mortha John Arthus Paul @ M.J.Paul, S/o. Meerayya, Christian and Others
...Respondents/ Defendants
8. Mortha Hepsiba @ Vadalamma, W/o. late Moses @ Micheil, Christian, aged 55 years, R/o. D.No. 15--9-21, N.G.O. Colony, Tanuku.
9. Mortha Janeema, D/o. late Moses @ Micheil, Christian, aged 35 years, R/o. D.No. 15-9-21, N.G.O. Colony, Tanuku.
10. Mortha Kumar, S/o. late Moses @ Micheil, Christian, aged 30 years, R/o. Palangi Village, Vundrajavaram Mandal, W.G.Dt.,
...8, 9, 10 Respondents/ Defendants
పై నెంబరు గ్రంథంలో మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 01-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రంథంను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **వి.సత్యమూర్తి**
25-11-2023 అడ్వకేట్, రాజమండ్రి

ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బిజెపి

నిడమర్రు: కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రవేశపెట్టిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలిపారు. ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే కార్మిక ప్రజా మహాధర్నాను జయప్రదం చేయాలని మండల సిఐటియు కార్యకర్తలు భువనపల్లి, నిడమర్రు, అడవికొలను గ్రామాల్లో కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే విభజన హామీలు అమలు చేస్తానని ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కంచ వరప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, తణుకు పట్టణమునకు చెందిన కాపా నాగరాజు, తండ్రి: సోమలింగం అను నేను తణుకు వేల్పూరు రోడ్డు వదలి వారి వీధి నుండి మా సొంత ఇంటికి సజ్జాపురంకి మారేటప్పుడు నా ఇండియన్ పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. **K-728556** ది. 25-04-2023వ తేదీన పడిపోయినది. దొరికిన వారు ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కాపా నాగరాజు
తండ్రి: సోమలింగం
అనూషా ఎంక్లేవ్, H/o. 35-39-1/33,
సజ్జాపురం, తణుకు, ప॥గో॥జిల్లా
సెల్: 94404 67844

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari Dsitrict
M.V.O.P. No. 70/2023

Between:
Kona Rubenu and Others ***...Petitioners***
AND
Mallula Surya Sai and Others ***...Respondents***

Notice to Respondent:
R-2: Mallula Venkateswara Rao, S/o. Subbarao, D.No. 4-76/2, Near Church, Narasimharajapur Agrahara, Undi Mandal, W.G.Dt., Pin: 534199 (Owner of Polo Car bearing Regd. No. AP 39 NB 0070)

In the above M.V.O.P. No. 70/2023 the 2nd Respondent hearing date stand posted to **01-12-2023 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.
Hearing Date: 01-12-2023

N.RAJASEKHAR, Advocate
Amalapuram Amalapuram
Dt: 23-11-2023 Cell: 9849193665

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
I.A.No 552/2023 in OS No.260/2017

Between:
మాదాసు మధుసూధన్ రావు ...వాది
And
ఏనుగు కృష్ణవేణి & another ...ప్రతివాది
To : **2వ రెస్పాండెంట్ :**
ఏనుగు శివసాయికృష్ణ, S/o. దుర్గానాగేశ్వరరావు, R/o. D.No. 3-113, మాడేపల్లి గ్రామం, మద్దిరావమ్మ దేవాలయం దగ్గర, ఏలూరు.
పై నెంబరు I.A.No 552/2023 in OS No.260/2017 లో 2వ రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొననందున పేపర్ ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ది. 8-12-2023 అయి ఉన్నది. సదరు తేదిన ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేని యెడల మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:08-12-2023

ఇట్లు
O.S.A.Siva Kumar,
Advocate,
Machilipatnam.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
I.A.No 551/2023 in OS No.260/2017

Between:
మాదాసు మధుసూధన్ రావు ...వాది
And
ఏనుగు కృష్ణవేణి & another ...ప్రతివాది
To : **2వ రెస్పాండెంట్ :**
ఏనుగు శివసాయికృష్ణ, S/o. దుర్గానాగేశ్వరరావు, R/o. D.No. 3-113, మాడేపల్లి గ్రామం, మద్దిరావమ్మ దేవాలయం దగ్గర, ఏలూరు.
పై నెంబరు I.A.No 551/2023 in OS No.260/2017 లో 2వ రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొననందున పేపర్ ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ది. 8-12-2023 అయి ఉన్నది. సదరు తేదిన ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేని యెడల మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:08-12-2023

ఇట్లు
O.S.A.Siva Kumar,
Advocate,
Machilipatnam.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRL. DISTRICT JUDGE) AT KOTHAGUDEM
I.A.No /2023 in MATOP No.84/2023

Between:
Banoth Venkataiah
...Petitioner/Claim Petitioner
And
Chettumala Manikya Rao and others
...Respondents/Respondents
NOTICE
To
1)Chettumala Manikya Rao, S/o Devasahayam, age 26 years, Driver of Lorry No.AP-16/TJ-2479, R/o.Malleswaram of Chintalapudi Mandal, Eluru District, **Respondent No.1**
2)Siva Koteswar Rao Garnepudi, S/o.Jagan Mohan Rao, age adult, Occ: Owner of Lorry No.AP-16/TJ-2479, R/o H.No.11-44, Ramachandrapuram Village, Yekonduru Mandal, NTR District.
Respondent No.2
Please take the notice that the above case is posted for your appearance on 28-12-2023 at about 10-30 AM. As such, both of you should appear in person of through an advocate, if fails is appear before th Hon'ble Court the matter will be decided ex-parte.
By order of the Court
Date:21-11-2023
Kothagudem

Immadi Ravi,
Advocate for Petitioner,
Kothagudem.

ఘనంగా కల్చరల్ ఫెస్ట్ ఆన్ డోనర్స్ డే

పోలవరం: గూటాల గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం కెవి.రాఘవన్ ఆధ్వర్యంలో కల్చరల్ ఫెస్ట్ ఆన్ డోనర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జి, పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కెవి.రాఘవన్, గూటాల సర్పంచి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **INTI SANTHA KUMARI** W/o. Inti Kutumba Rao, D.No. 8-6-21/1, Ward No. 13, Kummari Peta, Narasapuram, W.G.Dt. A.P. I have changed my name from **SANTHA KUMARI INTI KUTUMBA RAO,** (Old name) to **INTI SANTHA KUMARI** (New name) hence after all my documents and correspondence will be countinue with my new name **INTI SANTHA KUMARI** W/o. Inti Kutumba Rao,

వేలం ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో
E.P. 6/17 in **O.S. 474/2012**

బిట్వీన్:
మానేపల్లి ఉమామహేశ్వర బోసుబాబు (డైడ్) వగైరా ***-డిక్రీ హోల్డర్లు***
మరియు
మద్దాలి శ్రీనివాసరావు ***-జడ్జిమెంటు డెటార్***

ఈక్రింద తెలియపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వారి ఎదుట ది. 15-12-2023వ తేదీ ఉదయం 10.30 గంటలకు వేలం వేయబడును. కావున ఆసక్తి కలవారు పై కోర్టు వారి **ఎదుట ది. 15-12-2023వ తేదీ ఉదయం 10.30 గంటలకు** జరిగే వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: ప॥గో॥జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రీ, ఏలూరు మండలం, కాట్లంపూడి గ్రామంలోని ఆర్.ఎస్. నెం. 108/2లో గల య. 0-39 సెంట్లు భూమికి హద్దులు.
తూర్పు, దక్షిణం: వాడపల్లి నరసింహారావు
పడమర: అరిటాకుల సత్యనారాయణ గారి భూమి.
ఉత్తరం: సీతారామయ్య గారి భూమి.
DHR Value: Rs. 13,24,205/-
Ameena Value: Rs. 4,00,000/-

బి.గౌరీ శంకర్, అడ్వకేటు
ఏలూరు, సెల్: 7416236226

దస్తావేజు పోయినది

నా క్లయింట్ ప్రస్తుత పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, బ్యాంకు కాలనీ కాపురస్తులు మొగిలి రాజేంద్రప్రసాద్ గారి భార్య కారె డోరతి నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నా క్లయింట్ ప్రస్తుతం ఏలూరు జిల్లా, పూర్వం పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు దస్తావేజు నెం. 4694/2020, తేది. 23-07-2020 సం॥రం రు గల పై నెంబరు గల దస్తావేజును పొందియున్నారు. సదరు పై నెంబరు గల దస్తావేజును నా క్లయింట్ దివి. 14-11-2023 సం॥రం తేదీన తాడేపల్లిగూడెం స్టేషన్ రోడ్‌లో జిరాక్స్ సెంటరు వద్ద జిరాక్స్ తీయించు నిమిత్తం మా క్లయింట్ యింటి వద్ద నుండి వెళ్ళుచుండగా దారి మార్గములో నా క్లయింట్ మొగిలి రాజేంద్రప్రసాద్ గారి భార్య కారె డోరతి గార్కి చెందిన దస్తావేజు నెం. 4694/2020, తేది. 23-7-2020 గల ఒరిజినల్ దస్తావేజు కాపీ పడిపోయినది. సదరు పైన చెప్పబడిన దస్తావేజు ఎవరికైనను దొరికినచో సహాయము చేయమని కోరి ప్రార్ధించుచున్నాను.

పార్టీ చిరునామా:
కారె డోరతి, W/o. మొగిలి రాజేంద్రప్రసాద్
బ్యాంకు కాలనీ, తాడేపల్లిగూడెం - 534101
సెల్: 9440317839

అడ్వకేట్ చిరునామా:
దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ
తాడేపల్లిగూడెం - 534101
సెల్: 9440714445

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 156/2013

Between:
వాదులు: నల్లమిల్లి యుగంధర వీరరాఘవరెడ్డి (died) వగైరా
ప్రతివాదులు: నల్లమిల్లి ధనలక్ష్మి (died) వగైరా
To:
12వ ప్రతివాది: నల్లమిల్లి పావని, D/o. చక్రవర్తుల రాజగోపాలరెడ్డి, డోర్ నెం. 2-31, జుత్తిగ, పెనుమంట్ర మండలం.
13వ ప్రతివాది: మేడపాటి శైలజ, W/o. భరత్ కుమార్ రెడ్డి, డోర్ నెం. 2-31, జుత్తిగ, పెనుమంట్ర మండలం.
పై దావాలో లేటు నల్లమిల్లి చక్రవర్తుల రాజగోపాలరెడ్డి గారు చనిపోయినందున వారి వారసులుగా మీ ఇద్దరినీ దావాలో ప్రతివాదులుగా చేర్చినారు. కానీ మీరు దావాలో సమనులు అందుకొననందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ఇవ్వడమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 07-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** నుండి హాజరై మీ వాదన తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమునందు దావా తీర్మానించబడును.

K.V.N.KAMA SASTRI
K.RAVINDRA
24-11-2023 Advocates, Tanuku

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 161/2013

Between:
వాదులు: నల్లమిల్లి యుగంధర వీరరాఘవరెడ్డి (died) వగైరా
ప్రతివాదులు: నల్లమిల్లి ధనలక్ష్మి (died) వగైరా
To:
14వ ప్రతివాది: నల్లమిల్లి పావని, D/o. చక్రవర్తుల రాజగోపాలరెడ్డి, డోర్ నెం. 2-31, జుత్తిగ, పెనుమంట్ర మండలం.
15వ ప్రతివాది: మేడపాటి శైలజ, W/o. భరత్ కుమార్ రెడ్డి, డోర్ నెం. 2-31, జుత్తిగ, పెనుమంట్ర మండలం.
పై దావాలో లేటు నల్లమిల్లి చక్రవర్తుల రాజగోపాలరెడ్డి గారు చనిపోయినందున వారి వారసులుగా మీ ఇద్దరినీ దావాలో ప్రతివాదులుగా చేర్చినారు. కానీ మీరు దావాలో సమనులు అందుకొననందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ఇవ్వడమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 07-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** నుండి హాజరై మీ వాదన తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమునందు దావా తీర్మానించబడును.

K.V.N.KAMA SASTRI
K.RAVINDRA
24-11-2023 Advocates, Tanuku

ఎల్ఎన్‌డి పేటలో జనం కోసం జనసేన

పోలవరం: మండలంలోని ఎల్ఎన్‌డి పేట గ్రామంలో 97వ రోజు జనం కోసం జనసేన కార్యక్రమం మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిర్రి బాలరాజు పాల్గొన్నారు. అనంతరం బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాదేపల్లి శ్రీను పాల్గొన్నారు.

In the Court of the Hon'ble Addl. Senior Civil Judge, Eluru
E.P. No. 148/2015 in
O.S. No. 140/2010

Between:
Chalasani Sridhar ***...DHR***
AND
Mula China Nagireddy ***...JDR***

పై నంబరు పిటీషన్‌లో JDR అయిన Sri Mula Chinna Nagireddy, S/o. Kondareddy, R/o. D.No. 1-48, Balaji Nagar, Eluru, W.G.Dist., అను వారికి నోటీసులు అమలు కొరకు **ది. 30-11-2023 వాయిదా అయివున్నది.** సదరు వాయిదా రోజు శ్రీ పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఏలూరు **E.SRINIVASA BABU**
ది.18-11-2023 Advocate, Eluru
Ph: 08812-239498

మహారాజశ్రీ 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S. 575/22

మధ్య:
పి.సత్యనారాయణ **-వాది**
మరియు
The State rep. by its Collctor, W.G.Dist., భీమవరం మరియు 4 అదర్స్ **-ప్రతివాదులు**
ప్రకటన
పై నెంబరు గ్రంధములో 4వ ప్రతివాది అయిన Roads & Buildings Office, Near Fly Over, Sajjapuram, తణుకు వారికి శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపించినప్పటికిన్ని అమలు జరుగనందున శ్రీ కోర్టు వారు Substituted Service by Paper Publication ఉత్తర్వులు వేసియున్నారు. పై నెంబరు గ్రంధము **ది. 21-12-2023వ తేదీకి వాయిదా అయివున్నది.** కావున సదరు తేదీన మీరు స్వయముగా గాని, లేక మీ ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10.30 గం॥ ని॥లకు** సదరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో సదరు గ్రంధము మీ యొక్క పరోక్షములో తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
ఓ.ఎన్.కృష్ణ, అడ్వకేట్
తణుకు మందరపువారి వీధి, తణుకు
25-11-2023 సెల్: 9848199440

మహారాజశ్రీ తణుకు 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S. 162/2019

మధ్య:
M/s. Syndicate Bank, Tanuku, Now Canara Bank, rep. by its Manager **-వాది**
మరియు
1. కడిమి బెనర్జీకుమార్, S/o. గణేశ్వరరావు, డో.నెం. 5-19, Near Bus Stand, పైడిపర్రు, తణుకు.
2. కడిమి రాజేష్, S/o. గణేశ్వరరావు, లెక్చరర్, S.C.I.M. Govt. డిగ్రీ కాలేజ్, తణుకు.
3. గుంటకవి శ్రీనివాసరావు, S/o. రామయ్య, డో.నెం. 18-7-32, ఖుద్దూస్ నగర్, విజయవాడ. **-ప్రతివాదులు**
ప్రకటన
పై నెంబరు గ్రంధములో అయిన మీ ముగ్గురికి శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపించినప్పటికిన్నీ అమలు జరగనందున శ్రీ కోర్టు వారు Substituted Service by Paper Publication ఉత్తర్వులు వేసియున్నారు. పై నెంబరు గ్రంధము **ది. 26-12-2023వ తేదీకి వాయిదా అయి వున్నది.** కావున సదరు తేదీన మీరు స్వయముగా గాని, లేక మీ ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10.30 గం॥ ని॥లకు** సదరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో సదరు గ్రంధము మీ యొక్క పరోక్షములో తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
ఓ.ఎన్.కృష్ణ, అడ్వకేట్
తణుకు మందరపువారి వీధి, తణుకు
25-11-2023 సెల్: 9848199440

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT :: KHAMMAM
DISPUTE NO. 266 OF 2021

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manuguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,
...DISPUTANT
VERSUS
Mr. Bandam Bapi Raju, & 4 Others
To
Opponent No.1. Mr. Bandam Bapi Raju, S/o. Suranna Dora, Age: 33 years, Occ: 15th Batalian Police Constable, Manguru, R/o.H.No.3-6, Jagaramoalli Rampachodavaram, Jagarampalle, Seethampalle Mandal, East Godavari District.533288
Opponent No.2. Madivi Veera Venkata Posi Babu, S/o. Ganga Raju, Age: 32 years, Occ: 15th Batalian Head Constable, Manuguru, R/o.H.No.3-3, Mattemgudem, Mattagudem Town & Mandal, Weast Godavari District.534448
Opponent No.3. Erpa Sambaiah, S/o. Narsaiah, Age: 32 years, Occ: 15th Batalian Police Constable, Manguru, R/o.Bathulapalle Village & Post, Warangal District.506135
Opponent No.5. Chedala Ganapathi Reddy, S/o. Chinna Rami Reddy, Age: 32 years, Occ: 15th Batalian Police Constable, Manugur, R/o.H.No.6-60, Nelakanta Purushotham, East Godavari District.533288
...OPPONENTS
Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 35,656=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 19.12.2023 for your appearance. Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.